
# సర్వేజనా...

గంటి శ్రీరాం ప్రకాశ్



"గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం, లోకా సమస్తా సుఖినోభవన్తు!

"నాయనా మీ పేరు, గోత్రం ...

"శుభ శోభనే ... ముహూర్తే ...."

ఆశీర్వచనాలు పలుకుతున్న అర్చకస్వామి గొంతులో ఏదో వణుకు. వయసు పైబడి బక్కచిక్కి శల్యంలా ఉన్నాడు. చిరిగిన పంచె ... అంత పెద్ద పురాతన శివాలయంలో మన సంస్కృతికి పట్టిన స్థితిని సూచిస్తూ.

"బాబూ! చదువుకుంటున్నావా, ఉద్యోగం చేస్తున్నావా? వివాహమయిందా?"

"నేననుకున్న చదువు పూర్తిచేశానండీ! ఉద్యోగాన్వేషణలో ప్రస్తుతం...."

"శుభం! శీఘ్రమేవ ఉద్యోగ ప్రాప్తిరస్తు! శీఘ్రమేవ కళ్యాణప్రాప్తిరస్తు! తీర్థం తీసుకో!"

ఆయన శఠగోపం ఎత్తి దీవిస్తుంటే ఆ దేవుడే ఆశీర్వదిస్తున్నట్టు ...

"అయ్యా! ఇంత పెద్ద గుడి ... ఈ నాడు ఇలా ఉందేమిటి? భక్తులెవరూ కనబడటమే లేదు?"

"మామూలు రోజుల్లో భక్తుల సందడి ఉండటంలేదయ్యా! కార్తీక సోమవారాలకి, శివరాత్రికి మాత్రం కొందరు వస్తూంటారు."

"నా చిన్నప్పుడు దూరంగా ... అదిగో, అక్కడ ఒక పశువుల పాక, ఎడ్లు, రైతు ఉండేవారు. కానీ ఇప్పుడక్కడ అన్నీ ప్రైవేటు భవనాలే కనబడుతున్నాయి?"

"ఆలయ భూములే పోయినప్పుడు, ఇక వాటి అవసరం ఏమిటి నాయనా?"

"భూములు పోవడమా? అప్పుడు నూర్చిన పంట బళ్లమీద మీ ఇంటికి రావడం, ప్రతిసారీ ఆ బియ్యంతోనే ఊరంతా సంతర్పణ చేయడం ..."

"ఆ పాడి, పంట ఎప్పటిమాట! దున్నేవాడిదే భూమి అట కదా! సగం పొలం రైతు తీసేసుకున్నాడు."

"మరి ప్రభుత్వం ఏమీ చేయలేదా?"

"చెయ్యకేం? వచ్చే ఆదాయంకన్నా వ్యయం ఎక్కువవుతోందని మిగిలిన సగం భూమిని వేలం వేసి ఆలయాన్ని మాత్రం తన సంరక్షణలో ఉంచుకుంది."

"ఇలా అయితే మరి మీ భుక్తీ...?"

"మాకేమిటి ... నేనూ, మా ఆవిడే! ప్రభుత్వం ఇచ్చే జీవనభృతితో కాలం గడిచిపోతోంది. కష్టమవుతుందని కొడుకుని పట్నానికి పంపాను. వాడక్కడ పనిచేసుకుని బతుకుతున్నాడు."

"మీరు పోరాడవచ్చు కదా? ఈ పేదరికంలో ఇలా .... ఎందుకు?"

"ఈ వయసులో ఆ పోరాటాలూ అవీ మాకెందుకులే, బాబూ! ఈ జీవితం ఇలా వెళ్లిపోతే చాలు!"

అర్చకస్వామి కళ్లల్లో నీటి పొర. ఇక చూడలేకపోయాను. వస్తానని బయటకొచ్చాను. దూరంగా చుట్టూ రొయ్యల చెరువులు. అప్పుడైతే గుడిముందు కాలువ ఒక్కటే. వెనుకవైపు దూరంగా శ్మశానం. కాశీలో విశ్వేశ్వరాలయం

"నిన్న చక్రం ఉన్న రాగిరేకులను విగ్రహం పాదాల వద్ద ఉంచి పూజ చేశారు. ఆ రేకు ఇంట్లో ఉంటే శుభప్రదం. ఖరీదు పాతిక రూపాయలే! అదీ ఈ గంటే ఇస్తారు!" అంటూ భగవద్గీత బోధించిన శ్రీకృష్ణునిలా నాకేసి చూశాడు లైనులో మరో వ్యక్తి.
ఈలోపు టెలిఫోన్ మోగిన శబ్దం. గర్భగుడి నుండి బయటకు వచ్చి పూజారిగారు తన చేతిలోని కార్డ్‌లెస్‌లో ఏదో మాట్లాడుతున్నారు.

భౌగోళిక రూపాన్ని జ్ఞప్తికి తెస్తుండేది. చిన్నప్పుడు ప్రతి మాస శివరాత్రికీ జరిగే అభిషేకాలకు మా తాతగారితో వెళ్లడం, నమకం, చమకం, మహన్యాసాలతో శివార్చన చేసే భక్తులతో కిటకిటలాడేది. ఒక కార్తీక సోమవారం ఊరంతా ఉపవాసం ఉండి, ఆ రోజు రాత్రి గుడిలో భోజనాలు చేసేవారం.

పెద్దలు అర్చనలు చేస్తుంటే గుడి వెనుక స్థలంలో మేమంతా ఆటలు ఆడుకునేవాళ్లం. అల్లరి చేసే మాకందరికీ పూజారిగారి అరుపు వినిపించిందంటే హడల్. కొమ్మలనుండి మారేడు పత్రి కోస్తుంటే ముళ్లు గుచ్చుకుంటాయని మాటిమాటికీ హెచ్చరించేవాడు. ఆ అర్చకస్వామి, ఈయనా ఒక్కరే అంటే బాధగా ఉంది.

కాలువమీది చిన్న బ్రిడ్జిని దాటి తారురోడ్డును అనుసరించాను. కాలంతో పోటీపడి ఏవో సాధించే ప్రయత్నంలో మనవైనవి కొన్ని కోల్పోక తప్పదా?


దూరంగా మైకునుండి ఏవో మంత్రాలు వినబోతే మన భాషలా లేదు. రోడ్డుపై నుండి లోపలి వరకూ జనసందోహం.

దగ్గరకు వెళ్లిన తర్వాత అది ఒక మోడ్రన్ గుడి అని తెలిసింది. రోడ్డుకిరు వైపులా ఆయవారపు బ్రాహ్మలు. వచ్చి పైసలేస్తున్నవారిని దీవిస్తున్నారు చల్లగా ఉండాలని.

దైవదర్శనం కోరే భక్తుల బారు చాలావరకు ఉంది. గుడి ప్రాంగణంలో ఓ పెద్దసాములారు, కాషాయ వస్త్రాలు ధరించిన భక్తబృందంలో ఒక్కొక్కరి మెడలో రుద్రాక్షమాలలను వేసి దీక్షను ప్రసాదిస్తున్నారు.

లైనులో నిలబడి ఆ వ్రతాన్ని చూస్తూ ఆలయం లోపలికి చేరుకున్నాను. గర్భగుడి అంతా కాంతితో మెరిసిపోతోంది. పెద్ద పాలరాతి విగ్రహం. వెండి కిరీటం ... అలంకరణ! అణువణువు ఐశ్వర్యానికి ప్రతీకగా ఉంది. వచ్చిన జనసందోహాన్ని త్వరగా బయటకు పంపడానికి కాఖీ గూర్ఖా.

ఏదో పట్టుచీరను పంచెగా కట్టుకున్నట్టు పూజారిగారి పంచె. మెడలో బంగారు గొలుసు, రుద్రాక్షమాల. వచ్చినవారంతా హుండీలో, పళ్లెంలో నోట్లు వేస్తున్నారు. ఆయన తీర్థాన్ని ఇచ్చి, వెండి శఠగోపాన్ని ఓసారి తలమీద ఉంచుతున్నాడు.



గర్భగుడి బయట మరో కౌంటర్. లైన్‌లో నిలబడిన వారంతా ఒక్కో రాగి రేకును తెచ్చుకుంటున్నారు.

"ఏమిటండీ ఈ క్యూ?" ఓ పెద్దమనిషిని అడిగాను.

ఆయననుండి సమాధానం రాలేదు సరికదా నన్నో పిచ్చివాడ్ని చూసినట్టు చూశాడు.

"నిన్న చక్రం ఉన్న రాగిరేకులను విగ్రహం పాదాల వద్ద ఉంచి పూజ చేశారు. ఆ రేకు ఇంట్లో ఉంటే శుభప్రదం. ఖరీదు పాతిక రూపాయలే! అదీ ఈ గంటే ఇస్తారు!" అంటూ భగవద్గీత బోధించిన శ్రీకృష్ణునిలా నాకేసి చూశాడు లైనులో మరో వ్యక్తి.

ఈలోపు టెలిఫోన్ మోగిన శబ్దం. గర్భగుడి నుండి బయటకు వచ్చి పూజారిగారు తన చేతిలోని కార్డ్‌లెస్‌లో ఏదో మాట్లాడుతున్నారు. చిన్న పూజారి రాగిరేకుల కౌంటర్‌ను కట్టి విగ్రహం వద్దకు చేరుకున్నారు.

పెద్ద అర్చకస్వామి వడివడిగా అడుగులేస్తూ బయటకెళ్తుంటే, నేనూ ఆయన్ను అనుసరించాను. రోడ్డుకు ఆవలవైపు పార్క్ చేసున్న అంబాసిడర్ కారు డ్రైవర్‌ని పిలిచి...

"ఒరేయ్! పెద్దబ్బాయ్‌గారు ఫోన్ చేశారు. అర్జంట్‌గా రాజమండ్రి వెళ్లాలట. అక్కడ అరగంట పని. రానూ పోనూ ఆరువందలిస్తారు. నేనూ చెప్పాననుకో! వీలైనంత త్వరగా వచ్చేసేయ్! మళ్లీ సాయంత్రం కమిషనర్ గారింట్లో భజన ... వెళ్లాలి. మర్చిపోకూ!"

తన చేతి ఉంగరాలను సవరించుకుంటూ లోపలికి వెళ్లిపోయాడా పూజారి.

ఆ శివాలయం అర్చకస్వామి, ఈ పూజారి ... ఇద్దరి పరిస్థితులలో ఎంత తేడా?

లోకజ్ఞానం బాగా ఉన్న ఒక స్నేహితుని వద్ద ఈ విషయాన్ని ప్రస్తావించాను.

"తెల్లడబ్బుతో కట్టిన గుడిలోని విగ్రహం నల్లగా, నల్లడబ్బుతో తెచ్చిన గుడి విగ్రహం తెల్లగానే ఉంటాయిరా! ఈ గుడి కట్టించిన ఓ కాంట్రాక్టర్ పెట్టుబడికి దానిని బాగా నడిపించే పూజారి తెలివితేటలు తోడయ్యాయి. కాలానికి అనుగుణంగా నడుచుకోవాలి కానీ, నేను మారలేను అంటే కష్టాలు తప్పవు కదా!

"అయినా వ్యాపార సూత్రం పట్టించుకోకపోతే గుడి అయినా, బడి అయినా నడవడం కష్టమే!" అంటూ సాగిపోయాడు వాడు.

